జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 10-07-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 67 పేజీలు: 8 వెల : రూ.7



# ఇసుక మాఫియా.. అక్రమ దందా!

*** కాసుల వర్షం కురిపిస్తున్న ఇసుక తరలింపు * నిన్నటి వరకూ వైసీపీ.. నేడు కొందరు తెలుగు తమ్ముళ్ల హస్తం * రాత్రి వేళల్లో అక్రమ రవాణా * ఇసుక లారీలను అడ్డుకున్న ఎమ్మెల్యే ఎంజీఆర్**

**హిరమండలం, జులై 9 (వార్త):** ప్రభుత్వం నూతన ఇసుక విధానం తీసుకువచ్చినా ఇసుక మాఫియా మాత్రం అక్రమాలకు తెరదీస్తోంది. వంశధార నదీ గర్భం నుంచి ఇసుకను పెద్ద ఎత్తున యంత్రాలతో తోడేస్తూ విశాఖపట్నం తదితర ప్రాంతాలకు లారీల్లో తరలిస్తూ కాసులు చేసుకుంటోంది. ఈ ఇసుక తోడేళ్లకు కొందరు అధికారులు, మరికొందరు తెలుగు తమ్ముళ్లు వెనుక వుండి గుట్టుచప్పుడు కాకుండా ఈ దందాను కొనసాగిస్తూ కాసులు కూడబెట్టుకుంటున్నారు. నిన్న మొన్నటి వరకూ ఈ దందాను కొందరు వైసీపీ నేతలు కొనసాగించగా, ఇప్పుడు టీడీపీ నేతల కనుసన్నల్లోనే ఇది సాగుతోంది. గత రెండు రోజుల నుంచి అక్రమంగా గొట్టాబ్యారేజికి సుమారు 500 మీటర్ల దూరంలో వంశధారనదిలో ఇసుకను తవ్వుకుపోతున్నారు. దీంతో పాటు తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లే రహదారిలో భగరధీపురం సమీపంలో ప్రోక్లెయినర్ ఏర్పాటు చేసి ఇసుకను తవ్వి లారీల్లో తరలించేస్తున్నారు. నది నుంచి ఇసుక తరలింపు కోసం నదిలో కొంత భాగం తాత్కాలిక రహదారి ఏర్పాటు చేసుకుని ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. నది నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తుండటంతో నది గర్భాన పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయి. ఇసుక తరలింపునకు సంబంధించి మేజర్ పంచాయతీకు సంబంధించిన కొంత మంది తెలుగుదేశం పార్టీ నాయకుల హస్తముందున్న విమర్శలు ఉన్నాయి. ఒక్కో వాహనానికి రూ.15 వేలు నుంచి రూ.20 వేలు వరకు వసూల్లు చేస్తున్నట్టు సమాచారం. సంబంధిత అధికారులకు ఆమ్యామ్యాలు అందుతుండడంతో చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు. అలాగే ఒడిశా నుంచి ఆంధ్రాకు ఇసుకను లారీల్లో పెద్ద ఎత్తున కొందరు తరలిస్తున్నారు.

## ఇసుక లారీలను అడ్డుకున్న ఎమ్మెల్యే ఎంజీఆర్

హిరమండలంలోని నౌగూడ గ్రామం వద్ద ఒడిశా రాష్ట్రం మునిగుడ ప్రాంతం నుంచి విశాఖపట్నంకు తరలిస్తున్న ఇసుక లారీను పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మంగళవరం అడ్డుకున్నారు. ఇసుక అక్రమ తరలింపులో అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారు ఎవరైనా సరే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ఇసుకను ఉచితంగా అందజేస్తుందని, ఇతర ప్రాంతాలతో పాటు కొత్తూరు మండలం పెనుగొటివాడ నుంచి తరలిస్తున్న ఇసుక లారీలను తనిఖీలు చేయాలని సంబంధిత పోలీసులకు సూచించారు. నకిలీ బిల్లులతో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారం వచ్చిందని, దీంతో సంబంధిత లారీలను తనిఖీలు చేశామన్నారు. ఇసుక తరలిపోకుండా ఆయా ప్రాంత ప్రజలు అడ్డుకోవాలని, అవసరమైతే తనకు సమాచారం అందించాలని సూచించారు. ఆయన వెంట టీడీపీ నాయకులు నందిగాం సాయికృష్ణ పట్నాయిక్, సింహాచలం తదితరులు ఉన్నారు.



# 2026 నాటికి.. భోగాపురం ఎయిర్‌పోర్టు పూర్తి

*** దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దుతాం * ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి దిక్సూచి * 11న నిర్మాణ పనులను పరిశీలించనున్న సీఎం * విశాఖపట్నం నుంచి శ్రీకాకుళం పోర్టు వరకు రహదారి * కేంద్ర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు**

**శ్రీకాకుళం, జులై9 (వార్త):** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి దిక్సూచి అని కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. మంగళవారం విజయనగరం జిల్లా భోగాపురంలోని విమానాశ్రయ నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. భోగాపురం విమానాశ్రయ నిర్మాణం పూర్తయితే, ఉత్తరాంధ్ర రూపురేఖలు మారిపోతాయని, ఆర్థికంగా ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. తమ ప్రభుత్వ హయాంలో, 2015లోనే ఎయిర్‌పోర్టు నిర్మాణానికి ప్రతిపాదించామని, 2016లో కేంద్రం నుంచి అనుమతులు వచ్చాయని, 2019లో టెండర్ ప్రక్రియను కూడా మొదలు పెట్టామని తెలిపారు. గత ప్రభుత్వం ఎయిర్‌పోర్టు పనులను మొదలు పెట్టడంలో తీవ్ర జాప్యం చేసిందన్నారు. ఇప్పటివరకు సుమారు 25 శాతం పనులు జరిగాయని, యుద్ధ ప్రాతిపదికన పనులు నిర్వహించి, 2026, డిసెంబరు నాటికి ఎట్టి పరిస్థితిలోనూ విమానాశ్రయ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రిగా భోగాపురం ఎయిర్‌పోర్టును పూర్తి చేయడానికే అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఎయిర్‌పోర్టు వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 6 లక్షల మందికి ఉపాధి లభిస్తుందన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతం నుంచి వలసకు అడ్డుకట్ట పడుతుందన్నారు. విశాఖపట్నంతోపాటు ఉత్తరాంధ్రలోని ప్రాజెక్టుల పరిశీలనకు ఈనెల 11న ముఖ్యమంత్రి చంద్రబాబు వస్తున్నారని, ఆరోజు భోగాపురం విమానాశ్రయ పనులను కూడా పరిశీలిస్తారని మంత్రి తెలిపారు. కేవలం ఎయిర్‌పోర్టును పూర్తి చేయడమే కాకుండా, దానికి అనుబంధ పరిశ్రమలు, సంస్థల ఏర్పాటుకు కూడా తనవంతు కృషి చేస్తానని అన్నారు. వచ్చే 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా, పూర్తి అంతర్జాతీయ ప్రమాణాలతో, సకల సౌకర్యాలతో ఈ ఎయిర్‌పోర్టు నిర్మాణం జరుగుతుందని చెప్పారు.





జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## రూ.54లక్షలతో ఎడమ ప్రధానకాలువలో పూడికతీత

**హిరమండలం, జులై 9 (వార్త):** జిల్లాలో వంశధార, నాగావళి నదుల కాలువల నుంచి ప్రతీ రైతుకు సాగు నీరు అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. మంగళవారం మండలంలో వంశధార జలాశయంతో పాటు అనుసంధానమైన స్పిల్వే, జలాశయానికి నీటిని నింపే ఎత్తిపోతల పథకం, గొట్టాబ్యారేజిను వంశధార కట్టడాల విభాగం ఎస్ఈ రాంబాబుతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ మేరకు జలాశయంలో ఎంత మేర నిల్వలు చేపట్టారని, జలాశయానికి నీరు ఎలా చేరుతుందని, జలాశయానికి సంబంధించిన వివరాలను ఆరా తీశారు. అనంతరం మాట్లాడుతూ నీటి పారుదల శాఖకు సంబంధించిన కాలువలు ఎలా ఉన్నాయోనని పరిశీలించటం జరిగిందన్నారు. గొట్టా బ్యారేజి అనుసంధానమైన ఎడమ ప్రధాన కాలువ ద్వారా చివరి వరకు సాగు నీరు అందజేసేందుకు రూ.54 లక్షలతో పూడిక తీతలు చేపట్టడం జరిగిందన్నారు. త్వరలో కుడి ప్రధాన కాలువ ద్వారా సాగునీటిని అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టెక్కలి డివిజన్ సబ్ కలెక్టర్ నూరల్ కమర్,వంశధార కట్టడాల విభాగం హిరమండలం డివిజన్ ఈఈ ఎంవి.రమణ, అధికారులు పాల్గొన్నారు.

### ఉచిత ఇసుక పాలసీ విధానంతో
# అన్ని వర్గాలకు మేలు

*** వైసీపీ హయాంలో భవనరంగం కుదేలు * జిల్లాలో పనుల్లేక వలసబాట పట్టిన కార్మికులు * ఎమ్మెల్యే గొండు శంకర్ * నూతన ఇసుక పాలసీ విధానాన్ని స్వాగతిస్తూ నగరంలో ర్యాలీ**



**శ్రీకాకుళం టౌన్, జులై 9 (వార్త):** ఎన్డీఏ ప్రభుత్వం నూతనంగా తెచ్చిన ఇసుక పాలసీ విధానంతో రాష్ట్రంలో ప్రగతి బాట పట్టడంతో పాటు పేద ప్రజలకు మేలు కలుగుతుందని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నూతన ఇసుక పాలసీ విధానానికి స్వాగతం పలుకుతూ ఏడురోడ్ల కూడలిలో మంగళవారం దివంగత మహానేత ఎన్టి రామారావు, దివంగత మాజీ కేంద్రమంత్రి ఎర్రం నాయుడు విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఇసుకను ప్రైవేట్‌పరం చేయడంతో భవన నిర్మాణ రంగం కుదేలైందన్నారు. భవన నిర్మాణ కార్మికులు పనుల్లేక రోడ్డున పడ్డారన్నారు. పనుల్లేక వేలాది మంది జిల్లావాసులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం రావడంతో నిబంధనలు మార్చి ప్రజలందరికీ ఇసుక లభించేలా చర్యలు చేపట్టిందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్డీఏ ప్రభుత్వం ఇసుక పాలసీ విధానాన్ని అమలులోకి తెచ్చిందన్నారు. దీంతో అందరికీ ఉపాధి కలగనుందని చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడ్డ నెల రోజుల్లోనే ఉచిత ఇసుక పాలసీ విధానం అమలులోకి తెచ్చి కార్మికులకు, సామాన్య మధ్యతరగతి ప్రజలకు అండగా నిలిచిందన్నారు. గతంలో జగనన్న కాలనీ పేరిట లక్షలాది మెట్రిక్ టన్నుల ఇసుక దోపిడీకి వైసిపి ప్రభుత్వం పాల్పడిందన్నారు. నేషనల్ ట్రిబ్యునల్ నిబంధనలకు తూట్లు పొడిచిందని అన్నారు. స్టాక్ పాయింట్ల వద్ద ఉన్న ఇసుకను పేదల కోసం ఎన్డీయే ప్రభుత్వం అందుబాటులో ఉంచిందని చెప్పారు. జిల్లా స్థాయి ఇసుక కమిటీ నిర్ణయించిన ధరలను ఇసుక నిల్వల కేంద్రాల వద్ద ప్రదర్శించనున్నారని తెలిపారు. ఒక వినియోగదారుడికి రోజుకు గరిష్టంగా 20 మెట్రిక్ టన్నుల వరకు అనుమతి ఉంటుందని చెప్పారు. గ్రామాల్లో ఉన్న వాగులు, వంకల్లో లభ్యమయ్యే ఇసుకను స్థానిక అవసరాలకు వినియోగించుకోవచ్చన్నారు. అనంతరం ఏడు రోడ్ల జంక్షన్ నుంచి పాత బస్టాండ్ జంక్షన్ వరకు ర్యాలీగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీ దృష్టికి బూర్గం గ్రామ సమస్యలు



**కంచిలి, జులై 9 (వార్త):** కేంద్ర పౌర విమా నయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును బూర్గం సర్పంచ్ బొడ్డు అప్పారావు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. బూర్గం గ్రామానికి ఆనుకుని ఉన్న జాతీయ రహదారి వద్ద అండర్ బైపాస్ నిర్మించాలని, జాతీయ రహదారి నుండి రైల్వే గేట్ వరకు సిసి రోడ్డు, 80వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ హెడ్ ట్యాంక్ నిర్మించేలా చూడాలని కోరారు. ఎంపీని కలిసిన వారిలో బద్రి నాగేష్, బద్రి ఢిల్లీ రావు, రాపాక బాలరాజు, బోట్ట కోదండరావ్, కొరికాన మోహన్ రావు తలగాన వాసు ఉన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన కళింగపట్నం మాజీ సర్పంచ్

**గార, జులై 9 (వార్త):** కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడిని కళింగపట్నం మాజీ సర్పంచ్ జిల్లా వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి పొట్నూరు కృష్ణమూర్తి కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. గ్రామాభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు.





## కౌసల్యపురంలో విజయోత్సవ సభ

**కొత్తూరు, జులై 9 (వార్త):** మండలంలోని కౌసల్యపురంలో టీడీపీ నాయకులు మంగళవారం విజయోత్సవ సభను నిర్వహించారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన మామిడి గోవిందరావును సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఎవరికైనా ఎటువంటి కష్టమైనా తన దృష్టికి తీసుకువస్తే సహాయం అందిస్తానని తెలపారు. అనంతరం గ్రామంలో స్కూల్ విద్యార్థులకు యూనిఫారాలు, పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ లోతుగడ్డ తులసి వరప్రసాద్, అగతముడి అరుణ్ బాబు, ఎల్.తాతబాబు, టి.తిరుపతిరావు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ మంత్రి అప్పలరాజు వ్యాఖ్యలు అర్థరహితం

***టీడీపీ శ్రేణులపై నింద వేయడం మానుకోండి**
*** మందస మండల టీడీపీ నాయకులు**



**మందస, జులై 9 (వార్త):** మాజీమంత్రి సీదిరి అప్పలరాజు వ్యాఖ్యలు అర్థరహితమని పలువురు టిడిపి నాయకులు విమ ర్శించారు. హరిపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మందస మండలం హరిపురంలో జరిగిన ఎలక్ట్రికల్ షాపు దగ్ధమైన సంఘటనపై విచారణ వ్యక్తం చేశారు. ప్రశాంతమైన హరిపురం గ్రామంలో మునుపెన్నడూ లేనివిధంగా ఇటువంటి దుశ్చర్య జరగడంపై విచారం వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటించారు. ఇదే సందర్భంగా ఆ షాపు సందర్శనకు వచ్చిన మాజీ మంత్రి అప్పలరాజు తెలుగుదేశం పార్టీ నాయకులపై నిందలు వేయడం మంచిది కాదన్నారు. వ్యక్తిగత కక్షలు తీర్చుకునే సంస్కృతి నాటి లచ్చన్న నుండి నేటి శిరీష వరకు లేదన్నారు. మాజీ మంత్రి విచక్షణతో మాట్లాడాలని హితవు పలికారు. అదే ఎలక్ట్రికల్ షాప్ లో ఆ రోజు సిసి కెమారాలు పని చేయక పోవడం ఈ సంఘటన పై పలు అనుమానాలు వ్యక్తమవుతు న్నాయన్నారు. పోలీసులు సంఘటనపై తగు చర్యలు వెంటనే తీసుకొని నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి చెందుతున్న హరిపురంలో మునుపెన్నడూ లేని విదంగా రాజకీయ కక్షలు ప్రేరేపించవద్దని హితవు పలికారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు భావన దుర్యోధన, జిల్లా అధికార ప్రతినిధి దాసరి తాతారావు, ప్రధాన కార్యదర్శి లబ్బ రుద్రయ్య, హరిపురం తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు బైరిశెట్టి గున్నయ్య, పుల్లా వాసుదేవరావు, కొత్ర రామారావు, ఆనందరావు, వైకుంఠరావు, కనగల తేజ, సోమేశ్, ఏర్పుల జోగారావు, సింగుపురం వెంకటరావు, మధు, బీజేపీ జిల్లా కార్యదర్శి రౌతు చిరంజీవి, టేకి సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.



## కళింగ కోమటి సంఘం మాజీ అధ్యక్షుడు వెంకటర జగన్మోహనరావు మృతి

**నరసన్నపేట/జలుమూరు, జులై 9 (వార్త):** నరసన్నపేట కళింగ కోమటి సంఘం మాజీ అధ్యక్షుడు పొట్నూరు వెంకటజగన్మోహనరావు మంగళవారం ఉదయం మృతి చెందారు. జగన్మోహనరావు పార్థివదేహానికి నరసన్నపేట కళింగ కోమటి సంఘం ప్రతినిధులు తంగుడు జోగారావు, ఊన్న వెంకటేశ్వంరావు, ఊన్న రంగనాథ్, పొట్నూరు వీర భద్రస్వామి, పొట్నూరు క్రిష్ణ ప్రసాద్, వైశ్యరాజు శ్రీనివాసరాజు, పొట్నూరు శ్రీధర్, పొట్నూరు రమేష్, పొట్నూరు పృథ్విరాజ్ తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జగన్మోహనరావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ జగన్మోహనరావు పార్థివదేహం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కళింగ వైశ్య సంఘం అభివృద్ధికి, సభ్యుల మధ్య సమన్వయానికి జగన్మోహన్ రావు కృషి ఎనలేని సేవలు అందించారు.

## ఇసుక మాఫియాపై ఉక్కుపాదం

**నరసన్నపేట/జలుమూరు, జులై 9 (వార్త):** ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపుతామని నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. మంగళవారం నరసన్నపేటలోని టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానాన్ని ప్రభుత్వం తీసుకుని వచ్చిందన్నారు. త్వరలోనే నరసన్నపేట నియోజకవర్గంలో అనుమతులు రాగానే ఉచితంగా ఇసుకను అందిస్తామన్నారు. ప్రభుత్వానికి ఎటువంటి రాబడి లేకపోయినా పేదలకు ఆదుకునే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, దీన్ని తాము స్వాగతిస్తున్నామని బగ్గు రమణమూర్తి తెలిపారు.

## పోలాకి రహదారిలో ట్రాఫిక్ జామ్

**పోలాకి/జలుమూరు, జులై 9 (వార్త):** నరసన్నపేట నుంచి పోలాకి వెళ్లే రహదారిలో మంగళవారం సుమారు రెండు గంటల పాటు ట్రాఫిక్ జామ్ అయింది. లాకి రహదారిలో సుమారు రెండు గంటలకు పైగా ట్రాఫిక్ జామ్ అయింది. ఈ రోడ్డులో ఉన్న ఒక కళ్యాణ మండపం వద్ద వాహనాలు అడ్డదిడ్డంగా నిలిపివేశారు. దీంతో రెండు వైపులా వాహనాలు వెళ్లలేని పరిస్థితి తలెత్తింది. ఈ రూట్‌లో వెళ్లే ప్రయాణికులు అవస్థలు పడ్డారు.

## దివ్యాంగులను ఆదుకోండి



**జలుమూరు, జులై9 (వార్త):** దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేసి ఆదుకోవాలని నరసన్నపేట నియోజకవర్గానికి చెందిన దివ్యాంగుల సంఘం నాయకులు కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును కలిసి విన్నవించుకున్నారు. ప్రభుత్వం ఎన్నో సంక్షేమాలను అమలు చేస్తుందని దీనిలో భాగంగా దివ్యాంగుల సంక్షేమాన్ని కూడా అభివృద్ధి చేసే దిశగా కృషి చేయాలని వారు కోరారు.

## 'మా భూములు మాకు ఇప్పించండి'

**జలుమూరు, జులై 9 (వార్త):** మాకివలస గ్రామంలో ఉన్న గిరిజనులు తమకు సంబంధించిన భూములను ఇప్పించాలంటూ ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. స్థానిక భూముల వద్ద గిరిజనులు మాట్లాడుతూ.. ఎన్నో తరాలుగా తాము ఈ భూములను సాగు చేస్తున్నామని, ఇప్పుడు వేరే వారు వచ్చి ఈ భూములు మావేనని చెప్పి వాటిని అమ్ముకుంటామని తమను వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తమకు రక్షణ కల్పించాలని వారు కోరుతున్నారు.

## తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి

**నరసన్నపేట/జలుమూరు, జులై 9 (వార్త):** నరసన్నపేట నియోజకవర్గంలో పలు మండలాల్లో తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థలపై అధికారులు దృష్టి సారించాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఆదేశించారు. సోమవారం నరసన్నపేటలోని టీడీపీ కార్యాలయంలో గ్రామీణ సరఫరా విభాగం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలజీవన్ మిషన్‌లో నిధులు ఉన్నప్పటికీ ఎందుకు అభివృద్ధి చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. సమావేశంలో డీఈ, ఏఈలు సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

శ్రీకాకుళం



## వర్షాలు కురవాలని వరుణ యాగం

**సంతబొమ్మాళి, జులై 9 (వార్త):** సమృద్ధిగా వర్షాలు కురవాలని, పంటలు బాగా పండాలని కోరుతూ బోరుభద్ర గ్రామస్థులు మంగళవారం పాలపోలమ్మ తల్లి ఆలయం వద్ద వరుణ యాగం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఊరేగింపుగా ముర్రాటలతో ఆలయానికి వచ్చి అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించారు. సకాలంలో వర్షాలు కురియకపోవడంతో వరుణ యాగం చేశామని బోరుభద్ర గ్రామపెద్దలు, గ్రామస్థులు తెలిపారు.

# దళిత మహిళ ఇల్లు కూల్చివేత



**పలాస, జులై 9 (వార్త):** పలాసలోని శివాజీనగర్‌లో దళిత మహిళ నాగమ్మకు చెందిన ఇంటిని రెవెన్యూ అధికారులు కూల్చివేశారు.

*** కొందరు రాజకీయ నేతల ఒత్తిడి మేరకే * రెవెన్యూ సిబ్బందితో దళితుల వాగ్వాదం * సరైన పత్రాలు చూపించలేదంటున్న ఆర్ఐ**

సీతారామనగర్‌కు చెందిన మినమంటి నాగమ్మకు 2009లో బీపీఎల్ కోటాలో పురుషోత్తపురం సర్వే నెంబర్ 29/ 9పీలో రెండు సెంట్లు భూమికి డి పట్టాను పురుషోత్తపురం రెవెన్యూ విలేజ్ శివాజీ నగర్ పరిధిలో పలాస రెవెన్యూ అధికారులు మంజూరు చేసినట్లు బాధితురాలు నాగమ్మ వెల్లడించారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీకి ఈ ఖాళీ స్థలానికి సంబంధించిన పన్నులు కూడా కడుతోంది. ఈ స్థలంలో అప్పు చేసి రేకుల ఇంటిని నిర్మించుకుని నివాసముంటుంది. బతుకు తెరువు కోసం కాశీబుగ్గ బస్టాండ్‌లో కూరగాయలు విక్రయిస్తు జీవనోపాధి పొందుతుంది. ఈ నేపథ్యంలో కొంత మంది రాజకీయ నాయకుల ఒత్తిడి మేరకు పలాస రెవెన్యూ అధికారులు డి పట్టా భూమిపై ఇల్లు నిర్మించిన నాగమ్మను ఖాళీ చేయాల్సిందిగా హుకుం జారీ చేశారు. మంగళవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నిరంజన్ జేసీబితో ఇల్లు ముందు భాగాన్ని కూల్చివేశారు. ఈ క్రమంలో రెవెన్యూ అధికారులకు దళితులకు మధ్య వాగ్వాదం జరిగింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో రెవెన్యూ అధికారులు అక్కడ నుంచి వెళ్లి పోయారు. అప్పు చేసి కట్టుకున్న ఇంటిని రెవెన్యూ అధికారులు కూల్చివేసిన నేపథ్యంలో ఆ దళిత మహిళ కన్నీరుమున్నీరయ్యారు. ఈ విషయమై పలాస ఆర్ఐ నిరంజన్‌ను మీడియా ప్రతినిధులు వివరణ కోరగా సరైన పత్రాలు చూపించ కారణంగా ప్రభుత్వ భూములపై అక్రమ కట్టడాలను కూల్చివేశామన్నారు.

## క్రైం కార్నర్



### మట్టి అక్రమ తవ్వకాలపై
## అధికారులు దాడులు
### రెండు జేసీబీలు, నాలుగు ట్రాక్టర్లు సీజ్

**మందస, జులై9 (వార్త):** మందస పట్టణంలోని గోపాలసాగరంలో జరుగుతున్న మట్టి అక్రమ తవ్వకాలపై స్థానిక రెవెన్యూ అధికారులు దాడులు నిర్వహించారు. తహసీల్దార్ ఎల్.తిరుమలబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడుల్లో రెండు జేసీబీలు, ఆరు ట్రాక్టర్లును స్వాధీనం చేసుకున్నారు. పక్కా సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్టు అధికారులు చెబుతున్నారు. గోపాలసాగరంలో మట్టి తవ్వి, రియల్ ఎస్టేట్‌లకు తరలిస్తున్నట్టు తెలిపారు. ఈ దాడుల్లో డిప్యూటీ తహసీల్దార్ మద్దిల కృష్ణమూర్తి, ఎంఆర్ఐ ఎస్.చిన్నారావు, రెవెన్యూ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు. కాగా, వీటిని పోలీసు స్టేషన్‌కు తరలించినట్టు తహసీల్దార్ తిరుమలబాబు చెప్పారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**మందస, జులై9 (వార్త):** మందస మండలం కొర్రాయి గేటు అండర్ పాసేజ్ కింద తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమయ్యింది. సుమారు 45 ఏళ్ల వయస్సు ఉన్న వ్యక్తి మరణించి ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. మృతుని వద్ద చంద్రగిరి సామాజిక ఆసుపత్రిలో ట్రీట్మెంట్ పొందినట్లు మందుల చీటీ ఉంది. అందులో పేషెంట్ ముఖేష్ గా రాయబడి ఉంది. ఈయన యాచకుడిగా భావిస్తున్నారు. మందస పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. మృతదేహం సమాచారం తెలిసినవారు పోలీసులకు సంప్రదించాలని కోరారు.

## నాటుసారా స్థావరాలపై సెబ్ దాడులు



**మందస, జులై 9 (వార్త):** సోంపేట స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ ఆర్.జైభీమ్ సిబ్బందితో మందస మండలంలో గల కరియాపల్లి గ్రామంలో నాటుసారా తయారీని అరికట్టేందుకు గ్రామ శివార్లలో దాడులు చేశారు. అప్పటికే నాటుసారా తయారీకి సిద్ధంగా ఉంచిన 1500 లీటర్ల బెల్లం ఊటలను ధ్వంసం చేశారు. ఎవరు నాటుసారా బట్టీలు నిర్వహిస్తున్నారనే కోణంలో విచారణ చేసి వారిపై కూడా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ జైభీం చెప్పారు. దాడుల్లో ఎస్ఐ చంద్ర మోహన్, సెబ్ సిబ్బంది కాంతారావు, యోగేశ్వర్రావు భాను ప్రసాద్, నాయుడు తదితరులు పాల్గొన్నారు. మందస మండలంలో నాటుసారాని పూర్తి స్థాయిలో నివారించడానికి నాటుసారా తయారీ, రవాణా, నాటుసారా అమ్మకాలపై 9440902358 నంబరుకు తెలియజేయవలసిందిగా కోరారు. నాటుసారా పై సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సీఐ జై భీమ్ తెలిపారు.

## ప్రభుత్వ స్థలం ఆక్రమణపై ఫిర్యాదు

**పోలాకి/జలుమూరు, జులై 9 (వార్త):** పోలాకి మండల కేంద్రంలోని స్థానిక ఇందిరానగర్ వద్ద రెవెన్యూ వెలుగు కార్యాలయం మధ్యలో ఉన్నా వాటర్ ట్యాంక్ సమీపంలో ప్రభుత్వ స్థలాన్ని కొందరు ప్రైవేట్ వ్యక్తులు చదును చేసి ఆక్రమిస్తున్నారని జనసేన కార్యకర్తలు ఆ పార్టీ నరసన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జీ బలగ ప్రవీణ్ దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణం ఆయన సంబంధిత అధికారులకు ఫోన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో రెవెన్యూ అధికారులు ఆ ప్రదేశానికి వెళ్లి హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.

## సామాన్యులకు అందుబాటులో బియ్యం, కందిపప్పు

**పలాస, జులై 9 (వార్త):** కందిపప్పు, బియ్యం ధరలు అదుపులోకి తెచ్చేందుకు పలాస ఆర్డీవో భరత్ నాయక్ మంగళవారం కాశీబుగ్గ మూడు రోడ్ల జంక్షన్లో ప్రత్యేక దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కందిపప్పు కేజీ 160 రూపాయలకు అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. ఎవరికి ఎన్ని కేజీలు కావాలన్నా విక్రయిస్తామన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలాస తాసిల్దార్ ఎస్ ఎస్ వి ఎస్ నాయుడు, సివిల్ సప్లై డిటి రవికుమార్, వీఆర్వోలు పాల్గొన్నారు.




## 130 మందికి నేత్ర వైద్యం

**పలాస, జూలై9 (వార్త):** జిల్లా అంధత్వ నివారణ సంఘం ఆధ్వర్యంలో శంకరఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారిచే పలాస సత్యసాయి సేవాసమితి సహకారంతో పలాస సత్యసాయిబాబా మందిరంలో నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో130 మందికి కంటి పరీక్షలు చేశారు. 70మందికి కాటరాక్స్ ఆపరేషన్ కోసం, వైజాగ్ శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి రిఫర్ చేశారు. అక్కడ ఉచితంగా ఆపరేషన్ చేస్తామని నిర్వాహకులు చెప్పారు. ఈ వైద్య శిబిరంలో పలాస నేత్ర వైద్యాధికారి రోణంకి వెంకటరమణ, శంకరఫౌండేషన్ బృందం కంటి పరీక్షలు నిర్వహించారు. సత్య సాయి సేవా సంఘం తరుపున రోగులకు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థ కన్వీనర్ డోకి జగదీశ్వర్రావు, సేవదల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, స్పిరిట్యుల్ కోఆర్డినేటర్ బి.కామేశ్వరరావు, కె.కృష్ణ స్వామి, సభ్యులు టి.సునీత, టి.ఉష పాల్గొన్నారు.

## పలాసలో కేంద్రీయ విద్యాలయానికి స్థల పరిశీలన



**పలాస, జులై 9 (వార్త):** పలాసకు కేంద్రీయ విద్యాలయం మంజూరైందని రెవెన్యూ వర్గాలు తెలిపాయి. భవన నిర్మాణం కోసం ఆర్డీవో భరత్ నాయక్ మంగళవారం రెవెన్యూ బృందంతో కలిసి సూదికొండ ప్రాంతంలో స్థలం పరిశీలన చేశారు. కేంద్రీయ విద్యాలయానికి 12 ఎకరాలు స్థలం అవసరం కాగా సూదికొండ ప్రాంతంలోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఇక్కడ కొంత స్థలము కబ్జాకు గురికాగా, మరికొంత స్థలము స్వతంత్ర సమరయోధులు, ఎక్సైజ్ శాఖ కేటాయించినట్లు అధికారులు గుర్తించారు. కేంద్రీయ విద్యాలయం స్థలం కోసం అనువైన స్థలాన్ని గుర్తించే పనిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కే వెంకటేశ్వరరావు, తాసిల్దార్ ఎస్ ఎస్ వి ఎస్ నాయుడు, డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మీనారాయణ, ఎంఈఓ సిహెచ్ శ్రీనివాసరావు, సర్వేయర్ గిరి, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

### నేడు సంతబొమ్మాళిలో
## ఉచిత కంటి వైద్య శిబిరం

**సంతబొమ్మాళి, జులై 9(వార్త):** మండల కేంద్రం సంతబొమ్మాళిలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు శంకర్ ఫౌండేషన్ కోర్డినేటర్ రామారావు ఒక ప్రకటన లోతెలిపారు. జిల్లా అంధత్వానివారణ సంస్థ సౌజన్యం తో స్థానిక బస్టాండ్ సమీపంలో శ్రీ వెంకటేశ్వర ఆప్టికల్ కేంద్రం వద్ద ఈ శిబిరం జరుగుతుందన్నారు. ఉదయం 8గంటలకు జరగనున్న ఈ ఉచిత వైద్య శిబిరంలో సంతబొమ్మాళి గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.



## సిరిపురం పీహెచ్‌సీని పరిశీలించిన జనసేన బృందం

**మందస, జులై 9 (వార్త):** సిరిపురం పంచాయతీలోగల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆసుపత్రిని జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి దిలీప్ పాణిగ్రాహి, మందస జనసైనికులు సందర్శించారు. ప్రస్తుత వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులకు ముందు జాగ్రత్త చర్యలు, ఇతర అత్యవసర ఔషధాల లభ్యతపై వైద్యులతో చర్చించారు. పాము కాటు మందు లభ్యత గురించి కూడా చర్చించారు. సీజనల్ సంభవించే వ్యాధులను అరికట్టడానికి అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నందుకు ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు గుర్తించబడని వైద్య అభ్యాసకులపై ఆధారపడకుండా ప్రతి అవసరానికి ఆసుపత్రిని సందర్శించాలని ఆకాంక్షించారు. ఆసుపత్రిని సందర్శించే ప్రక్రియలో అక్కడికి చికిత్స నిమిత్తం విచ్చేసిన రోగులు మరియు సాధారణ ప్రజలతో మాట్లాడిన సందర్భంలో ఆసుపత్రికి రహదారిని నిర్మించాలని పలువురు అభ్యర్థించారు. సిరిపురం ప్రధాన రహదారి నుంచి ఆసుపత్రికి రోడ్డు మార్గం లేకపోవడంతో ఆసుపత్రికి వస్తున్న రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, బాలింతలు, కాన్పు ప్రసవాల కోసం వస్తున్నవారికి మరింత ప్రమాదకరంగా ఉందని.. గత ప్రభుత్వంలో దీన్ని పూర్తిగా విస్మరించారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో ఈ రోడ్డు మార్గం వేసె విధంగా చర్యలు తీసుకోవాలని జనసేన బృందానికి ప్రజలు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి దిలీప్ పాణిగ్రాహి, గుసిరి కిరణ్ యాదవ్,పొత్తంగి రమణ, బమ్మిడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## 'యూనిఫాం పంపిణీలో జాప్యం చేయొద్దు'

**పలాస, జులై 9 (వార్త):** విద్యార్థులకు కావాల్సిన యూనిఫామ్‌ల పంపిణీలో జాప్యం చేయకూడదని జిల్లా విద్యాశాఖ అధికారి కే వెంకటేశ్వరరావు అన్నారు. పలాస మండల రిసోర్స్ కేంద్రంలో ఉన్న యూనిఫారాలను మంగళవారం తనిఖీ చేశారు. ఇప్పటివరకు ఎన్ని దుస్తులు పంపిణీ చేశారు, గోదాంలో ఉన్న యూనిఫాంలో, రికార్డులో ఉన్న యూనిఫామ్‌లపై ఆరా తీశారు. యూనిఫామ్స్ పంపిణీలో ఇబ్బంది ఉంటే తెలియజేయాలని, తక్షణమే పరిష్కరించేందుకు వీలవుతుందని ఆయన చెప్పారు. ఈయనతో పాటు మండల విద్యాశాఖ అధికారులు సిహెచ్ శ్రీనివాసరావు, సిహెచ్ సత్యం, ఎమ్మార్పీలు పోతనపల్లి బాలరాజు, శివ పాల్గొన్నారు.

## ముగిసిన సీతానగరం గ్రామ దేవత సంబరాలు

**సంతబొమ్మాళి, జులై 9 (వార్త):** నౌపడ పంచాయితీ సీతానగరం గ్రామంలో ఆదివారం నుండి జరుగుతున్న తోటపాలమ్మ తల్లి గ్రామ దేవత సంబరాలు మంగళవారం వైభవంగా ముగిశాయి. ఆలయానికి వేకువజాము నుంచి భక్తులు బారులు తీరారు. మహిళలు ముర్రాటలు, ప్రసాదాలతో ఊరేగింపుగా వెళ్లి మొక్కుబడులు చెల్లించుకున్నారు. మూడు రోజులుగా బుర్రకథ, పగటి వేషాలు, తోలుబొమ్మలాట, డీజే డాన్సులతో మూడు రోజులు గ్రామంలో నిర్వహించారు.





## పౌష్టికాహారం పంపిణీ

**పలాస, జులై 9 (వార్త):** బాలింతలకు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యం గా ఉంటారని పలాస టీడీపీ కార్యదర్శి బడ్డ నాగరాజు అన్నారు. మున్సిపాలిటీ 7వ వార్డ్ పరిధిలోని గల అంగన్వాడీ సెంటర్లో మంగళవారం పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్‌లో విటమిన్ తో కూడిన పౌష్టిక ఆహారం లభిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# కూర్మావతారంలో జగన్నాథుడు

**శ్రీకాకుళం టౌన్, జులై9 (వార్త):** శ్రీకాకుళం నగరంలోని ఇల్లిసి పురంలో ఉన్న గుండిచా మందిరంలో జగన్నాథ స్వామి మత్స్యవతారంలో మంగళవారం భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన పూజారి సుభాష్ పండా ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారిని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకుని పూజలు చేశారు.

## వరాహావతారంలో అలంకరణ

**హిరమండలం, జులై9 (వార్త):** జగన్నాథ స్వామి రథయాత్రలో భాగంగా స్వామి వారు వరాహా రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవారం గుండిచా మందిరంలో స్వామి వారికి ఆలయ అర్చకులు సురేష్ పాడి, శ్రీనివాస పాడీలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పెద్దపేల్లిపేటలో భజన

**గార, జులై 9 (వార్త):** పెద్దపల్లి పేట గ్రామంలో వేంచేసి ఉన్న జగన్నాథ స్వామి దేవాలయంలో మంగళవారం ఉదయం కూర్మావతారంతో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారికి అభిషేకాలు, అష్టోత్తర శతనామావళితో ఆలయ పూజారి



మహేంద్ర కోదండ రామాచార్యులు పూజలు చేశారు. సాయంత్రం బందరువానిపేటకు చెందిన రామభక్త యువజన సంఘం ఆధ్వర్యంలో భజనా కార్యక్రమం నిర్వహించారు. భజనలో గ్రామ పెద్దలు మందుల అన్నాజీ రావు, మైలవరపు మూర్తి, బైరి వెంకటరావు, ములగాపు రాము పాల్గొన్నారు.







## రూ.5లక్షలతో కుడికాలువలో పూడికతీత పనులు

**హిరమండలం, జులై 9 (వార్త):** వంశధార కుడి ప్రధాన కాలువలో పూడిక తీత పనులు చేపట్టి వారం రోజుల్లో సాగునీటిని అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వంశధార కట్టడాల విభాగం ఎస్ఈ రాంబాబు అన్నారు.మంగళవారం మండలంలో పాతహిరమండలం వద్ద కుడి కాలువలో గుర్రపుడెక్క,పూడిక తీత పనులు పరిశీలించారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ 0-15 కిలో మీటర్ల పరిధిలో 8 పనులకు గాను జిల్లా కలెక్టర్ నిధులు రూ.5లక్షలతో పనులు చేపడుతున్నామన్నారు.త్వరలో కుడి కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు.ఈయనతో పాటు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు

## గర్భిణీలకు రక్త పరీక్షలు



**హిరమండలం, జులై 9 (వార్త):** గర్భిణీలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని వైద్యాధికారి సిహెచ్.సాయిగీత సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని పిహెచ్‌సిలో పిఎంఎస్ఎవైలో భాగంగా గర్భిణీలకు ఉచితంగా రక్తపరీక్షలు నిర్వహించారు.ఈ మేరకు 78 మంది గర్భిణీలకు పరీక్షలు నిర్వహించగా, అందులో 17 మంది గర్భిణీలు హైరిస్క్‌గా గుర్తించారు. వారిని జిల్లా కేంద్ర ఆసుపత్రిక పంపించినున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతీ నెలా పిఎంఎస్‌వైలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని, దీని వలన గర్భిణీతో పాటు పుట్టబోయే బిడ్డకు మంచి ఆరోగ్యాన్ని అందిస్తుందన్నారు. గర్భిణీలు పౌష్ఠికాహారాన్ని తప్పనిసరిగా తీసుకుంటే మంచి ఆరోగ్యాన్ని పొందగలుగుతారన్నారు. జెమ్స్ ఆసుపత్రికి చెందిన గైనాకాలాజిస్ట్ చల్లా ప్రమీల, రేడియాలేజిస్ట్ గుడారి మౌనికలు గర్భిణీలకు రూ.1000 విలువ గల రక్తపరీక్షలు, స్కానింగ్, హెచ్‌ఐవీ పరీక్షలు, సిఫిల్స్ స్క్రీనింగ్, క్షయవ్యాధి పరీక్షలు నిర్వహించారు. నిర్వహించుకున్న గర్భిణీలకు సత్యసాయి సేవా సమితిసభ్యులు భోజనాన్ని అందజేసారు. ఈమెతో పాటు వైద్యాధికారి ఫరూఖ్ హుస్సేన్, పిహెచ్‌ఎన్ మోహిణి, హెల్త్ విజిటర్ రోజారమణి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## కౌలురైతులందరికీ గుర్తింపు కార్డులు

**హిరమండలం, జులై 9 (వార్త):** కౌలు రైతులందరికీ గుర్తించి వారికి ప్రభుత్వం అందజేస్తున్న గుర్తింపు కార్డులను అందజేస్తున్నామని మండల వ్యవసాయాధికారి బి.సంధ్య తెలిపారు. మంగళవారం హిరమండలం రైతు సేవా కేంద్రం-2 లో కౌలు రైతులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ నెల 2 నుంచి 13 వరకు సమావేశాలు నిర్వహించి కౌలు రైతులందరికీ సిసిఆర్‌సి కార్డులను అందజేయటం జరుగుతుందన్నారు. ఇందుకు భూ యజమాని ఏ రైతుకు కౌలుకు ఇస్తారో సంబంధిత భూ యజమానికి రెండున్నర ఎకరాల భూమి ఉండాలని, కౌలు రైతు ఎకరా భూమి కౌలుకు తీసుకోవాలని, ఎస్సీ, ఎస్‌టి, బీసి వారే అర్హులన్నారు. రైతు భరోసా పథకాన్ని అన్నదాత సుఖీభవపథకంగా ప్రభుత్వం మార్చిందన్నారు.భూసార పరీక్షలు నిర్వహించిన రైతులకు వాటికి సంబంధించిన పరీక్షకు పత్రాలను అందజేయటం జరుగుతుందన్నారు. రైతు సేవా కేంద్రాల్లో ప్రతీ సమాచారాన్ని సేకరించాలని ఆమె కోరారు. ఈమెతో పాటు రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# ఉపాధిలో అక్రమాలు జరిగితే సహించం

### సామాజిక తనిఖీలో సిబ్బందిపై ఆగ్రహించిన పీడీ

**హిరమండలం, జులై 9 (వార్త):** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అక్రమాలు జరిగితే సహించేది లేదని డ్వామా పీడి జీవి చిట్టిరాజు హెచ్చరించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సామాజిక తనిఖీ-2024కు సంబంధించిన బహిరంగ ప్రజా వేదిక ఎంపీడీఓ డిడి.స్వరూపారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ మేరకు మండలంలో పలు చోట్ల జరిగిన ఉపాధి పనుల్లో ఉపాధి కూలీల మస్తర్లు దిద్దుబాట్లు,రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవటంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసారు.అలాగే పలు పనుల్లో కొలతల్లో తేడాలు ఉన్నట్లు గుర్తించారు.అలాగే తంప గ్రామానికి చెందిన ఉపాధి హామీ పథకం పనుల్లో 13 మంది కూలీలకు 40 రోజులపాటు పనులు చేపట్టినా నేటి వరకు ఉపాధి కూలీ అందజేయకపోవటం,తదితర అంశాలను గుర్తించారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం నిధులు చెల్లింపులు,పనుల కొలతలు,వేతన దారుల వివరాల నమోదు 12 అంశాలకు చెందిన దస్త్రాలు సక్రమంగా నిర్వహించాలని ఆయన సూచించారు.పలు గ్రామాల్లో రహదారులకు ఇరువైపులా నాటిన మొక్కలు కనిపించటం లేదని గుర్తించారు. అలాగే మండలంలోని ఎన్ఆర్ఈజిఎస్,ఐటిడిఏ,పిఆర్,గ్రామీణ నీటి సరఫరా, సమగ్ర శిక్ష అభియాన్ విభాగాలకు చెందిన రూ.12.62 కోట్లు నిధులు వినియో గంపై సామాజిక తనిఖీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డివిఒ లవరాజు, ఏపిడి రాధ, ఎస్సాఆర్పీలు, జెడ్పీటీసి పొగిరి బుచ్చిబాబు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు, విద్యావేత్త తూలుగు తిరుపతిరావు మాస్టారు, సర్పంచ్‌లు, ఎంపీటీసిలు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు




## దళితుల సమస్యలు పరిష్కరించండి

### జిల్లా కలెక్టర్‌ని కోరిన తైక్వాండో శ్రీను

**శ్రీకాకుళం టౌన్, జులై 9 (వార్త):** శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను అంబేద్కర్స్ ఇండియా మిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తైక్వాండో శ్రీను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను దుశ్శాలువతో సత్కరించి బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని జ్ఞాపికగా శ్రీను అందజేశారు. జిల్లాలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సహకరించాలని కలెక్టర్‌ను కోరారు. దీనికి జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి దళితుల సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించేందుకు తన పరిధిలో అవసరమైన చర్యలు తీసుకుంటామని హామినిచ్చారు.





## గొర్రెలకు వ్యాధులు సోకకుండా టీకాలు

**బూర్జ, జులై 9(వార్త):** నీలాదేవీపురం గ్రామంలో వెటర్నరీ డాక్టర్ జ్యోత్స్న ఆధ్వర్యంలో గొర్రెలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మంగళవారం టీకాలు వేశారు. గొర్రెలకు వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తపై పెంపకం దారులకు తెలియజేశారు. కార్యక్రమంలో లంక జగన్నాధనాయుడు, కోడి గోవింద రావు, మజ్జి రమణమూర్తి, కోడి హరినాథ్ ,గురనా విస్సు, కర్రి సంజీవరావు, వంజరాపు దాలినాయుడు, కొయ్యాన చంద్రరావు, కొయ్యన దుర్గారావుతోపాటు నీలాదేవిపురం యాదవ సోదరులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజనుల భూములు కాపాడాలని వినతి

**శ్రీకాకుళం టౌన్, జులై 9 (వార్త):** మాకివలస గ్రామంలోని ఆదివాసీలకు చెందిన భూములను సత్యనారాయణ గుప్తా అనే వ్యక్తి ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తున్నాడని, దీన్ని తక్షణం అడ్డుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాబ యోగేశ్వరరావు శ్రీకాకుళం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. సత్యనారాయణ గుప్తా అనే వ్యక్తి గ్రామానికి ప్రభుత్వం మంజూరు చేసిన రోడ్డును, విద్యుత్ ట్రాన్స్‌ఫర్ బిగించకుండా తన పలుకుబడితో అడ్డుకుంటున్నారన్నారు. తక్షణం అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.


Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## ప్రభుత్వాసుపత్రి ఆవరణలో ప్రైవేట్ కార్ల

# పార్కింగ్ అడ్డా





ఇచ్ఛాపురం, జూలై 9, (వార్త): స్థానిక ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో ప్రైవేట్ కార్లు పార్కింగ్ అడ్డాగా మారింది. ఆసుపత్రిలో గతంలో ఒకే గేటు ఉండేటప్పుడు 108 అంబులెన్స్‌తోపాటు 104 వాహనం, వైద్యులు సిబ్బంది వాహనాలకు మాత్రమే అనుమతి ఉండేది. తర్వాత కాలంలో కొంతమంది స్థానికులు కార్లను నిలిపేవారు. దీంతో ఆస్పత్రికి వచ్చే రోగులకు, ప్రజలకు ఇబ్బందిగా మారింది. ఇది గమనించిన గత వైద్యులు ప్రైవేట్ వాహనాలను లోపలికి రాకుండా అడ్డుకున్నారు. అనంతరం రెండో వైపు గేట్‌ను తెరిచారు. పార్కింగ్ ప్లేస్ ఎక్కువగా ఉండడంతో టాక్సీ స్టాండ్ వాహనాలతో పాటు కొంతమంది ప్రవేట్ వ్యక్తులు వాహనాలను పార్కింగ్ ప్లేస్‌గా వాడుకుంటున్నారు. రోగులకు ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్న వైద్యులు, సిబ్బంది చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ పార్కింగ్ స్థలం లేదు ద్విచక్రవాహం నిలపడమే కష్టం. అటువంటిది నాలుగు చక్రాల వాహనాలు నిలిపేందుకు స్థలం కొరతగా ఉండడంతో అందరికీ ప్రభుత్వ ఆసుపత్రి ఉచిత పార్కింగ్ అడ్డాగా మారింది. ఇంకొక విశేషం ఏమిటంటే ఇటీవల కాలంలో హాస్పటల్లో పార్కింగ్ స్థలం ఉందని తెలిసి కొత్తగా కార్లు కొనడం మొదలు పెట్టరు. కొంతమంది వ్యాపారస్తులు కూడా వారి వ్యాపారాల నిమిత్తం వచ్చే వాహనాలను కూడా ఇందులోనే నిలుపుతుండడంతో వైద్యులు నోరు మెదకక పోవడం అనుమానాలకు తావిస్తోంది.

## ఇచ్ఛాపురం డైలీ మార్కెట్‌లో

# ట్రాఫిక్ కష్టాలు



ఇచ్ఛాపురం, జూలై 9, (వార్త): పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నిత్యం ట్రాఫిక్ కష్టాలు ప్రజలను పీడిస్తున్నాయి. పట్టణ పరిధిలో ఎక్కడ పార్కింగ్‌కు అనువైన స్థలం లేకపోవడంతో ఎక్కడ ఖాళీ ఉంటే అక్కడ వాహనం నిలపడంతో ట్రాఫిక్ ఇబ్బందులు పోలీసులకు సవాల్‌గా మారాయి. వికె పేట రోడ్లో నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు ఉండేవి. సీఐ ఇమ్మానియేల్ రాజు ప్రైవేటు సెక్యూరిటీ కార్డును ఏర్పాటు చేయడంతో స్టేట్ బ్యాంకు వద్ద ట్రాఫిక్ రద్దీ నియంత్రించడంతో కొంతమేర ఉపశమనం కలిగింది. కానీ డైలీ మార్కెట్ చుట్టూ ఇబ్బందులు తప్పడం లేదు. రథం వీధి రోడ్‌లో, మిషన్ కుట్టు లైన్‌లో, జాతీయ రహదారి వైపు మూడు వైపులా లగేజ్ ఆటోలు, ట్రాలీ రిక్షాలు, రోడ్డుపై అడ్డంగా నిలిపి వేసి సరుకులను లోడింగ్ అన్లోడింగ్ చేస్తున్నారు. కళాసీలు కూడా రోడ్డుకి అడ్డంగా వాహనాలు నిలిపి లోడింగ్ అన్లోడింగ్ చేయడం వల్ల ప్రజల ఇబ్బందులు పడుతున్నారు. ఎవరైనా వెనుక నుండి వచ్చి దారి అడిగిన వారిపై ఆటో యజమానులు, ఆటో డ్రైవర్లు, కలాసీలు, రిక్షా హ్యాకర్లు ఎదురు తిరిగి పడుతుం డడంతో ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారు. వారి లోడింగ్ అన్లోడింగ్ కార్యకాలాపాలు ముగిసే వరకు వాహనాలను రోడ్డుపై నిలిపి పని పూర్తయ్యేకే దారి ఇస్తున్నారు. అంబులెన్స్ వచ్చిన పోలీస్ జీప్ వచ్చిన ఆగాల్సిందే. మరోపక్క రోడ్డు పక్కనే వ్యాపారాలు విస్తరించి రోడ్డు చుట్టూ ఆక్రమించడంతో రహదారి కాస్త ఇరుగ్గా మారుతుంది. పక్కకి జరగమంటే తమ పేదలమని రోడ్డు మీద జీవిస్తే తమ కడుపు కొట్టి జీవనోపాధిని లేకుండా చేయొద్దని జాలి కథలు వినిపిస్తు ఉండడంతో ఎవరు ఏమీ అనలేని దుస్థితి నెలకొంది. డైలీ మార్కెట్ చుట్టూ ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక మార్గాలను అన్వేషించాలని వికెపేట స్టేట్ బ్యాంక్ ట్రాఫిక్ తరహాలో ఏదైనా మార్గం అన్వేషిస్తే బాగుంటుందని స్థానికులు భావిస్తున్నారు.

## అన్నార్తుల ఆకలి తీరుస్తున్న గొండు శంకర్ అన్నా క్యాంటీన్



శ్రీకాకుళం, జూలై 9 (వార్త): పేదలు, అన్నార్తులకు అండగా నిలుస్తూ ఆకలి తీరుస్తున్న గొండు శంకర్ అన్నా క్యాంటీన్ నేటితో 446 రోజులు పూర్తి చేసుకుంది. గత 445 రోజులుగా నగరంలోని ఏడురోడ్ల కూడలి, పాత బస్టాండ్ ప్రాంతాల్లో నిత్యం వందలాది మంది అన్నా క్యాంటీన్ వద్ద ఆకలి తీర్చు కుంటున్నారు. వాతావరణంతో సంబంధం లేకుండా ఖర్చుకు వెనుకాడకుండా రుచికరమైన, నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలన్న లక్ష్యంతో కొనసాగుతూ అందరి మన్ననలు పొందుతోంది. ప్రభుత్వ అన్నా క్యాంటీన్ పునఃప్రారంభించేంత వరకు అన్న క్యాంటీన్ కొనసాగుతుందని ఇచ్చిన హామీని గొండు శంకర్ నెరవేర్చుకుంటున్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
పలాస

# ముస్లింల సమస్యల పరిష్కారానికి కృషి

పలాస, జూలై 9 (వార్త): ముస్లింల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జామియా మస్జిద్ ప్రెసిడెంట్ ఎస్‌కే భాష, సెక్రటరీ ఎస్‌కే బషీర్‌లు అన్నారు. జిల్లా ముస్లిం మైనార్టీ టీడీపీ కార్యదర్శి సయ్యద్ శిలార్, కాశీబుగ్గ మైనారిటీ లీడర్ షేక్ మొహమ్మద్ గౌస్‌ల అధ్యక్షతన శ్రీకాకుళం జిల్లా పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ, కాశీబుగ్గ జామియా మస్జిద్‌లో మంగళవారం ఉదయం 10 గంటల నుండి 3 గంటల వరకు జిల్లా టీడీపీ ముస్లిం మైనారిటీలు సభ్యుల సమావేశం జరిగింది. ముఖ్యంగా ఈ సమావేశంలో ముస్లింల సమస్యలపై చర్చించారు. ముస్లింలకు ప్రభుత్వం నుండి రావలసిన పథకాలు, భూములు అన్యాక్రాంతం, స్మశానవాటికల నిర్మాణం, పాత వాటికి ప్రహరీ నిర్మాణం, ముస్లింలు ఎక్కువగా ఉన్న ప్రాంతంలో షాది ఖానాలు ఏర్పాటు, గురువులకు, మౌజన్లకు ప్రభుత్వము ఇస్తున్న గౌరవ వేతనం ప్రతినెలా 1వ తేదీన వచ్చేటట్లు ప్రయత్నం చేయడం, పేద ముస్లిమ్‌లకు ఇళ్ల స్థలాలు, లేదా ఇళ్లు, ముస్లింలకు రావలసిన ఋణాలు వంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీకాకుళం జిల్లా ముస్లిం మైనారిటీలు సభ్యులు నిజాముద్దీన్, బహదూర్ భాష, మోహమద్, షేక్ ఖాసీం, ఇచ్ఛాపురం మైనారిటీ లీడర్ మొహమ్మద్ జిలానీ, జిల్లాలో ముస్లిమ్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


























